పొట్టి శ్రీరాములకు నివాళులు అర్పించిన జిల్లా పోలీసులు

విశాలాంధ్ర-ఒంగోలు : అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు మరియు అధికారులు, సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించినారు. పొట్టి శ్రీరాములు హరిజనుల ఉద్ధరణకు పాటుపడ్డాడని, అంతేగాక స్వాతంత్ర ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపబడ్డారని, వారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ఆ మహోన్నత వ్యక్తిని మనమంతా స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ డీఎస్పీ బి.మరియాదాసు, డీపీఓ ఏఓ యం.సులోచన, డిసిఆర్బి సిఐ భీమానాయక్, ఆర్ఐ శ్రీహరిరెడ్డి మరియు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణి

విశాలాంధ్ర-కనిగిరి : రిటైర్డ్ సిండికేట్ బ్యాంక్ మేనేజర్ చదలవాడ బాలగురయ్య తండ్రి చదలవాడ గురవయ్య జ్ఞాపకార్థం శుక్రవారం కనిగిరి ఎస్సీ బాలురహాస్టల్ 2, ఆనంద నిలయం విద్యార్థులకు చలికాలం ఇబ్బందులను పడుతుం డటంతో 70 మంది విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చదలవాడ బాలగురయ్య మాట్లా డుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన పే బ్యాక్ సొసైటీ ద్వారా విద్యార్థులు చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించిన తర్వాత మీరు వచ్చినటువంటి పరిస్థితులకు కింద స్థాయి విద్యార్థులను సామాజిక అణచివేతకు గురవు తున్న వర్గాలకు చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు కిరణ్ రాజ్, సురేంద్ర, మాలల ఐక్యవేదిక శాంతరాజు, స్వర్ణ యానాది, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ విద్యార్థులు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సీఎంను కలిసిన మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : తెలంగాణ నూతన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాదులోని సచివాలయంలోని ఒంగోలు ఎంపీ మాగుంట కలిశారు.

నల్ల దుస్తులతో నిరసన తెలిపిన అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-పామూరు : అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం మానుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని గురువారం పట్టణంలో అంగన్వాడి కార్యకర్తలు నల్ల చీరలతో నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం తహసి ల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ పక్క అమలవుతున్న విధముగా వేతనాలు ఇతర బెనిఫిట్స్‌ను అమలు చేయాలని శాంతియుతంగా చేస్తున్న ఆందోళన లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. న్యాయపరమైన డిమాండ్లు పరిష్కా రం అయ్యేంతవరకు ఈ సమ్మె కొనసాగిస్తామన్నారు. బెదిరి ంపుల ధోరణి మానుకోవాలి సమస్యల వైపు కృషి చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సురేష్‌కు అంగన్వాడి కార్యకర్తలు అందజేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఏపీ టీఎఫ్ సీఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు తోట శ్రీనివాసులు జెఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్య దర్శి షేక్ నాయబ్ రసూల్ తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంటియస్‌ను వర్తింపజేయాలని, ఫీల్డ్‌లో తిరగ దానికి రవాణా ఖర్చులు చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమ బద్ధీకరణ చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు ఏపీటీఎఫ్ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో ఏపిటీ ఎఫ్ నాయకులు బి రవీంద్ర, జి రామకృష్ణ, కే చెన్నయ్య, హమ్మద్, ఎలి కా శీను, వహీద్, నరసయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు దీప్తి, సతీష్, పాల్గొన్నారు.

స్పందనలో జేసీకి వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని అటవీ ప్రాంతం లోని చెంచు గుడాలలో త్రాగునీటి సమస్య అధికంగా ఉన్న దని దోర్నాల మండల బీజేపీ కన్వీనర్ సూరవరపు గంటి వీరారెడ్డి శుక్రవారం స్థానిక బొగ్గరపు కల్యాణ మండపంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ కు ఓ వినతిపత్రం అందజేశారు. మండలంలో పలు సమ స్యలపై బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. గూడాలలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సక్ర మంగా నిర్వహించాలని మర్రిపాలెం తుమ్మలబైలు, కొర్ర పోలు, తదితరగూడాలలో ఉపాధి హామీపథకం పనులు జరగ ట్లేదని, తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరి హారం అందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోచ్చు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవస్థానంలో కోటపాటి అన్నదాన వితరణ

విశాలాంధ్ర పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రముఖ పారిశ్రా మికవేత్త కోటపాటి జనార్ధన్‌రావు మాలలు ధరించిన అయ్య ప్ప స్వాములకు అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. 2018 వ సంవత్సరంలో శాశ్వత అన్నదానానికి 2 లక్షల 51000 రూపాయలు విరాళంగా ఇచ్చారని, అప్పటి నుండి ప్రతి సంవత్సరము డిసెంబర్ 15వ తేదీన కోటపాటి జనార్ధన్ రావు పేరు మీద అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తు న్నామని, రెండు నెలలు నిత్య అన్నదానానికి ఉచితంగా నీళ్లను కూడా సరఫరా చేస్తున్నారని దేవస్థానం అధ్యక్షులు గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్యలు తెలిపారు. వాయి నేని వైట్ మాల్యాద్రి, కోటపాటిరాము, పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో తెలుగు ప్రజల కోసం సాధించిన రాష్ట్ర అభివృద్ధికి మనందరం కలిసికట్టుగా కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులోని సీ.వీ.ఎస్. రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, పీ.డీ.సీ.సీ. బ్యాంక్ చైర్మన్ వై.ఎం. ప్రసాద్ రెడ్డిలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి దానిని సాధించిన ఘనత పొట్టి శ్రీరాములుకి దక్కుతుందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా పొట్టి శ్రీరామలు పోషించిన పాత్ర ఎంతో ఉందన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తోందన్నారు. ఒంగోలు మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేనిదన్నారు. హరిజనోద్ధరణ కోసం, హరిజనుల దేవాలయ ప్రవేశం కోసం పొట్టి శ్రీరామలు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం నేడు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్. ఆర్.డీ.ఓ. విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కట్టా రామచంద్రరావు, తహశీల్దార్ మురళి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- ఏఐటీయూసీ నాయకులు ఇబ్రహీం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఎండీ ఇబ్రహీం డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏఐటీయూసీ, సీఐటీయూల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో భాగంగా బేస్తవారి పేట ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్ర వారం అంగన్వాడీలు, ఆయాలు నల్ల రిబ్బన్లు ధరించి నిర సన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు, నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్స రాల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులు అంగన్వాడీలేనని, ఎఫ్ఆర్ఎస్ పేరుతో, యాపుల పేరుతో రోజుకు 16 గంటలు అంగన్వాడీ కార్యకర్త లతో పని చేయించుకుంటూ శ్రమదోపిడికి పాల్పడు తున్నారని దుయ్యబట్టారు. వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని, అంగన్వాడీ సెంటర్లకు అందజేసే వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ మెనూ లో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేలం సుబ్బా రావు, 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రవికుమార్, ఎంఆర్పీఎస్ నాయకులు షాలేం రాజు, ఆనంద్, జయరాజు, భరణి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్న పూర్ణ, సీఐటీయూ కంబం కన్వీనర్ ఎస్కే అన్వర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రిమ్స్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు
- కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : రిమ్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు డిమాండ్ తీశారు. సమ స్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద కాంట్రాక్టు ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలనుశుక్రవారం ప్రారంభించారు. ఒంగోలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ, బెస్ట్ కంట్రోల్ సిబ్బంది వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తూ గత రెండున్నర సంవత్సరాలుగా ఏజిల్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టు కింద పని చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 549 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.16 వేలు ఇవ్వవలసి ఉండగా రూ.12 వందలు ఈపీఎఫ్ కింద, రూ.18 వందలు ఈఎస్ఐ కింద మొత్తం రూ.13 వేల వంద రూ. మాత్రమే చెల్లిస్తూ ప్రతినెల ప్రతి కార్మికుల నుండి రూ.2 వేల 900 దోపిడీ చేస్తున్నారన్నారు. అలాగే సెక్యూరిటీ గజిట్ ప్రకారం రూ.12 వేల 600 లకు బదులు పీఎఫ్, ఈఎస్ఐ కలిపి రూ. 10 వేలు, రూ. ఇస్తూ రూ.2 వేల 600 దోపిడీ చేస్తున్నారన్నారు. బెస్ట్ కంట్రోల్ వారికి రూ.16 వేలకు బదులు కేవలం రూ.11 వేల 859 మాత్రమే ఇస్తూ రూ.4 వేల 144 రూ. దోపిడీ చేస్తున్నారన్నారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్డీ సర్దార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం కార్మికుల జీతాలు గురించి ప్రజల ఒకటో తేదీన జీతాలు చెల్లించా లని, అందరికీ నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షుడు, రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు.

జీఎంఆర్ విద్యా సంస్థలను వరించిన స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు అందిస్తున్న ప్రతిష్ఠాత్మక స్కూల్ ఎక్సలెన్స్ అవార్డుకు జీఎంఆర్ విద్యా సంస్థ ఎంపిక చేయబంది. ఈ అవార్డును హైదరాబాదు హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జీఎంఆర్ విద్యా సంస్థల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ జి మల్లికార్జునరెడ్డి అందుకోవడం జరిగింది. అవార్డు తీసుకున్న అనంతరం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ జీఎంఆర్ విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ అవార్డు రావడం గర్వకారణం అని, ఈ అవార్డు సాధించుటకు నిరంతరన కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు.

గ్రామీణ తపాలా డాక్ సేవక్ సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర-కనిగిరి : కేంద్ర ప్రభుత్వం న్యాయమైన గ్రామీణ డాక్ సేవక్ ల సమస్యలను సత్వ రమే పరిష్కరించాలని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అన్నారు. డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎని మిది గంటల పని విధానం అమలు చేసి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, చాలీచాలని జీతాలతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగులకు పెన్షన్ గ్రాడ్యుటీ, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పిం చాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12 24 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త నిర వధిక సమ్మె నాలుగో రోజు చేరిన నేపథ్యంలో ఏఐటియుసి మద్దతు ఇచ్చింది. డివిజన్‌లోని పొదిలి బ్రాంచ్ సేవక్ ఉద్యోగులు, కనిగిరి ఏఐటి యుసి కార్మికులు కనిగిరి పుర వీధుల్లో భారీ ర్యాలీ చేశారు. ఏఐజీడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెబీ మీరావలి మాట్లా డుతూ తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినాలతో పాటు కమలేష్ చంద్ర కమిటీ నివేదికలోని జీడిఎస్ అనుకూల అంశాలన్నీ అమలు చేయకుండా గత ఐదేళ్లుగా మాయమాటలు చెబుతూ కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తంతితపాల గ్రామీణ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

అమరజీవికి నివాళులర్పించిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 61వ వర్ధంతి వేడుకలను స్థానిక వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో గట్ల విజయభాస్కర్‌రెడ్డి, జొన్నల గడ్డ గోవిందయ్య, షేక్ ఖాదర్ బాషా, షేక్ నాయబ్ రసూల్, షేక్ హాజీ గౌస్, పబ్బతి సూరి, నీరు కట్టు నాయబ్ రసూల్, శ్రీరామ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్విన్, డీఎస్పీ రామరాజు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డు శు క్రవారం శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దోసపాటి నరసయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆశ్రమంను ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, డీఎస్పీ రత్నాకరం రామరాజు శుక్రవారం ప్రారం భించారు. సమాజంలో మానవతా దృక్పథంతో దివ్యాం గులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని, సకలాంగులతో సమానంగా దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణా రెడ్డి, బిటిఏ అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి గయాజ్, కవి కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బిటిఏ మాజీ అధ్యక్షులు ప్రతాప్, సంస్థ జనరల్ సెక్రటరీ రెడ్డి సంధ్య, ఆరు మండలాల దివ్యాంగుల అధ్యక్షులు, కార్యదర్శులు గౌరవా ధ్యక్షులు, సభ్యులు ఎస్కే.నాగూర్‌బి, పాల్గొన్నారు.

అంగన్వాడీలకు అన్యాయం చేయవద్దు

నాలుగవ రోజుకు చేరిన సమ్మె

విశాలాంధ్ర-మర్రిపూడి : అంగన్వాడీలకు అన్యాయం చేయ వద్దని కార్యకర్తలు మండల కేంద్రమైన మర్రిపూడి తాసిల్దార్ కార్యాలయం ఎదుట, మోకాళ్ళపై కూర్చొని సమ్మె చేశారు. శు క్రవారం నాడు జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ కు అడ్డుపడి అంగన్వాడీలకు అన్యాయం చేయవద్దని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అంగన్వాడి కేంద్రాల తాళాలు పగల కొట్టి దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయమని వారన్నారు. అంగన్వాడి కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-తర్లుపాడు : రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన తర్లు పాడులో శుక్రవారం జరి గింది. స్థానికుల కథనం ప్రకారం తర్లుపాడు, మార్కాపురం రోడ్డు ఎల్ సి నెంబర్ 231 గేట్ ను ఎక్స్‌ప్రెస్ ట్రైన్ రావడం మూలాన మూసి వేయడం జరిగింది. దీంతో స్థానిక నాయుడు పల్లె ఎస్సీ కాలనీకి చెందిన గోదా తిరుపాలు (70) సం, గేటు సమీపాన ఉన్నరోడ్డు దాటుతున్న క్రమంలో ఆకస్మికంగా మార్కాపురం వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఆ వృద్ధుడిని ఢీ కొట్టడం జరిగింది. దీంతో వృద్ధుడు రెండు ముక్కలుగా విడిపోయి మరణించాడు. స్టేషన్ మాస్టర్ కూడా మార్కాపురం రైల్వే పోలీస్ శాఖ అధికారులకు సమాచారాన్ని తెలియజేశారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో గాయపడిన టీడీపీ నాయకుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు యడ్లపల్లి చిన్న వెంకట్రావు సొంత పొలంలో ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి వెన్ను ఎముక విరగడంతో విజయవాడ రమేష్ హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పీసీపల్లి మండలానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త కడప ఓబుల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పరామర్శించి రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజే శారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామ య్య ములకా నాగేశ్వరరావు మండల తెలుగు యువత అధ్య క్షులు ఏనుగంటి నాగేంద్రబాబు, ఒంగోలు పార్లమెంటు బీసీసెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య పీసీపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మూలె వెంకటేశ్వరరెడ్డి, తెలుగు యువత నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్

విశాలాంధ్ర-కంభం : సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఈనెల 16 నుండి 19 వరకు పెన్ డౌన్/ మౌస్ డౌన్ చేయనున్నారు. శుక్రవారం మండల విద్యాశాఖాధికారి మరియు పలు ఉపా ధ్యాయ సంఘాలకు నోటీసు పత్రాలను అందజేస్తూ వారి మద్దతును కోరారు. తమ న్యాయమైన కోరికలు తీర్చని పక్షంలో 20 నుండి నిరవధిక సమ్మెలో పాల్గొనను న్నట్లు తెలిపారు. వారికి మద్దతుగా కంభం మండల ఏపీటీ ఎఫ్, యూటిఎఫ్, ఎస్టియు మరియు టి ఎన్ యు తదితర ఉపాధ్యాయ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది.

యర్రగొండపాలెం మోజెష్ ది కస్టోడియల్ డెత్

- జిల్లా కలెక్టర్‌కు దళిత నేతలు ఫిర్యాదు

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై, సీఐ చిత్రహింసలకు గురై మరణించిన మాదిగ యువ కుడు మోజెష్ ది కస్టోడియల్ డెత్‌గా పరిగణించాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు దళిత నేతలు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగల్ రావు, సృజన్ మాదిగ, దుగ్గిరాల విజయ్ కుమార్ దార అంజయ్య, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లో పిర్యాదు చేశారు. యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఈ నెల 6 వ తేదీన నాగిపోగు మోజేష్ ను 19 సంవత్సరాల మాదిగ యువకుడిని కౌన్సిలింగ్ పేరుతో ఎర్రగొండపాలెం ఎస్సై రాజేష్ సిఐ మారుతీ కృష్ణలు తోడ పలుక్కొని ఖాకి కోటింగ్ ఇచ్చారన్నారు. ఎటువంటి కేసులు లేని అమాయకుడైనా తన కొడుకు మోజేష్ ను పోలీస్ స్టేషన్లో కొడుతున్నారని తెలుసి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తండ్రి యోహాను కూడా దొంగ పాస్టర్ నా కొడక అంటూ పిల్లోడిని పెంచడం చేతకాద అంటూ ఎస్సై, సిఐ చేడు తిట్లు తిట్టరన్నారు. తాను చెయ్యని నేరని తనని కొట్టడమే కాకా తన తండ్రిని కూడా దూసించి అవమాని చడంతో మోజేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పెట్రోల్ పోసు కొని బలవన్మరణం పొందాడన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మార్కాపురం సబ్ కలెక్టర్‌చే మోజెస్ మరణ ఘటన పై విచారణకు ఆదేశించారన్నారు.

242 మందికి ఉచిత మెగావైద్యశిబిరం

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పట్టణంలోని బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో శుక్ర వారం 242 మందికి ఉచిత వైద్యం అందిం చినట్లు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా మందులు, ఉచితముగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మెగా వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు ప్రతి ఒక్కరికిని సంబంధించిన అన్ని పరీక్షలు బరువు, బిపి,షుగర్,కంటి కలకలు,కంటికి సంబంధించిన పరీక్షించి తగిన మందులు అందజేసి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఓపి 242మంది, ఐ ఆపరేషన్- 41 మంది,ఈ ఎన్ టి సర్జరీస్-3 మంది, జనరల్ సర్జరీస్-06,మందికి ఆర్థో ఆపరేషన్ 02, మందికి,గైనిక్ సర్జరీ 7 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని మల్లంపేట గ్రామంలో బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ట్రస్ట్ ద్వారా అందించిన ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలను వైసీపీ నాయకులు కాలూరి రమణయ్య ఆధ్వర్య ంలో 10వ తరగతి విద్యార్థులకు శు క్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లా డుతూ బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నారని, విద్యార్థుల విద్యాభివృద్ధికై బూచేపల్లి కుటుంబం చేస్తున్న పలుఅభివృద్ధి కార్యక్రమా లను వివరించారు. ఈ పుస్తకాలను చక్కగా సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని రమణయ్య కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మనాభరావు, వైసీపీ నాయకులు కోట్ల ఫిలిప్, పోలు అంజయ్య, కోట్ల విల్సన్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థిరాస్తి వేలం ప్రకటన

శ్రీయుత ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో...

E.P. No. 697/2019
A.C.P. No. 1114/2018

M/s. INDUSIND BANK, Chennai
Rep. by its G.P.A. cum Executive (Legal)
Boosi Manoj Kumar
.....Decree Holder

Vs

1. MUSULURI PADMAVATHI
2. SADINENI ANJANEYULU
.....J. Drs.

పై తెలిపిన కోర్టులో డి.హెచ్.ఆర్. బ్యాంకు అవార్డు బాకీని రాబట్టుకొనుటకై పై నెంబరు గల ఇ.పి.ని పై తెలిపిన 1వ జె.డి.ఆర్. పై దాఖలు చేయగా, సదరు కోర్టు వారు క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని తేది. 02-01-2024న వేలం జరుపుటకై ఉత్తర్వులు జారీ చేసి యుండిరి. కావున, సదరు స్థిరాస్తి వేలంలో పాల్గొనదలచిన వారు సదరు కోర్టు వారి ఎదుట తేది. 02-01-2024న ఉదయం 10 గంటలకు హాజరు కాగలరు.

షెడ్యూలు:

ప్రకాశం జిల్లా, మార్కాపురం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఏరియా - అద్దంకి సబ్-రిజిస్ట్రార్ ఏరియాలో చేరిన, బొద్దువానిపాలెం మజరా, మేదరమెట్ల గ్రామం - సర్వే నెం. 954/B ఎ. 1-50 సెంట్లు లేక 0.606 హెక్టార్లు విస్తీర్ణం గల మెట్ట భూమికి హద్దులు : తూర్పు : పొలిమేర, దక్షిణం : నలమోతు నాగేంద్రమ్మ, బండారు హనుమంతరావు గార్ల భూములు వగైరాలు, పడమర : మంగమూరి సుబ్బారావు మరియు పద్దమూడి శ్రీను గార్ల భూములు, ఉత్తరం : బండారు సాంబశివరావు గారి భూమి.

డి.హెచ్.ఆర్.విలువ: రూ. 5,00,000/-లు
అమీనా విలువ : రూ. 30,00,000/-లు
వేలం తేదీ : 02-01-2024
తదుపరి హియరింగు తేదీ: 08-01-2024
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు: **పసుమర్తి శ్రీధర్,** M.B.A, B.L
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాది
ఒంగోలు.

అంగన్వాడి కార్యకర్తలకు మద్దతు పలికిన టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి మద్దతుగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మద్దతు పలికారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మూడు రోజులుగా చేస్తున్న దర్గా కార్యక్రమానికి మద్దతు పలికి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన సమస్యలను. పరిష్కరించేందుకు చేస్తున్న ధర్నాను, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని తెలియజేశారు. మాజీ మండల కన్వీనర్ అంబటి వీర రెడ్డి, షేక్ మాబూ, రావిక్రింది సుబ్బ రత్నం, షేక్ రఫీ, చెన్నారెడ్డి, టిడిపి నాయకులు కార్య కర్తలు, అంగన్వాడి కార్యకర్తలకు మద్దతు పలికారు.

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంగన్ వాడీల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు రావెళ్ల మాల కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నాలుగవ రోజు వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయంలో నందు సమ్మె జరిగింది. ఈ సమ్మెను ఉద్దేశించి ప్రాజెక్టు నాయకురాలు సీహెచ్ రఫియా మాట్లాడుతూ మా డిమాండ్ల మీద శాంతియుతంగా మేము సమ్మె చేసుకుంటుంటే వివిధ డిపార్ట్మెంట్ వారు మా యొక్క సెంటర్ల తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకోవటం చాలా హే యమైన చర్య అని వారన్నారు, ఇది మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రమీల, నాగేంద్రమ్మ, సలోమి, రెడ్డెం తిరుపతమ్మ, పెద్దక్క, అనురాధ, రేఖ, రమాదేవి, మల్లేశ్వరి, వెంకట లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ధోబి మహాసంగ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా కాకర్ల రాంబాబు

ఏకగ్రీవంగా ఎన్నిక నియామక పత్రం అందజేసిన రాష్ట్ర నాయకత్వం

విశాలాంధ్ర-ఒంగోలు : నేషనల్ ధోబి మహాసంగ్" ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ఒంగోలుకు కాకర్ల రాంబాబును ఏకగ్రీవంగా నియమిస్తూ "నేషనల్ ధోబి మహాసంగ్" జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా, కోటప్పకొండలో రాష్ట్ర స్థాయిలో జరిగిన రజక ఆత్మీయ సదస్సులో కాకర్ల రాంబాబు నియామక పత్రం అందుకున్నారు. ఆల్ ఇండియా రజకసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు పాతపాటి అంజిబాబు, నేషనల్ ధోబీ కలి మహాసంగ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కాకర్ల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం షేక్ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మరణం పట్ల సంతాపం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పశ్చిమగోదావరి జిల్లాలో ఉపాధ్యాయుడుగా ఉద్యమ నాయకుడిగా పనిచేస్తూ సాబ్జి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలలో భాగస్వామి అయ్యారు. 2021 మార్చిలో తూర్పుగోదావరి పశ్చిమగోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసనమండలికి జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించారు. సిపిఎస్ రద్దు కోసం జరిగిన అనేక పోరాటాలలో క్రియాశీలక పాత్ర వహించారు. ఆయన కుటుంబానికి ప్రధాన సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అరియారం సురేష్, అధ్యక్షుడు జె వెంకటరావు, ప్రధాన కార్యదర్శి పాదుషా, జి. శ్రీనివాసులు, హస్తి వీరాంజనేయులు సాంబశివరావు, నాగేంద్రరావు, కె. వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు దీప్తి, ప్రవీణ్, సీఆర్‌పీలు తెలిపారు.

వైసీపీరాష్ట్ర మైనారిటీ జాయింట్ సెక్రెటరీగా ఎస్.కె షేక్షావలి

విశాలాంధ్ర-మార్కాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎస్‌కె షేక్షావలి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో 2001- 2005 మధ్యకాలంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

నారాయణ లో ముగిసిన ఎం ఓ సి, ఎం యు ఎన్ గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక భాగ్యనగర్‌లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో జిల్లా స్థాయి సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎంఓసి, ఎం యు యెన్ గ్రాండ్ ఫినాలే ఘనంగా ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణ విద్యాసంస్థల జిల్లా స్థాయి ఏజీఎం ఎన్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే పోటీ ప్రపంచంలో తలపడి ఎందుకు ఆంగ్ల విద్య ఎంతో ముఖ్యమని, కమ్యూనికేషన్ స్కిల్స్ అత్యంత ముఖ్యమని, అటువంటి నడిపించాలని మెరుగు పరచు కోవటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయని తెలిపారు. ఆర్ఐ శ్రీను, విజయలక్ష్మి, క్లస్టర్ ప్రిన్సిపల్ వేద వతి, సాఫ్ట్ స్కిల్ ఆర్ ఎస్ టి జీవన్, ప్రిన్సిపాల్ ఏడి సాఫ్ట్ స్కిల్ ఇన్స్ట్రక్టర్స్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ జేసీ. శ్రీనివాసులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రం దోర్నాలలో శుక్రవారం నాడు బొగ్గరపు సత్యమ్మ కళ్యాణ మండపము నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌లు హాజరయ్యారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి రాగానే చిత్తశుద్ధితో వాటిని పరిశీలించి ఆ పనుల యొక్క స్థితిని బట్టి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అదేవిధంగా ఆ పనుల యొక్క పురోగతిని సైతం సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ యొక్క సమస్యలపై ముఖ్యంగా భూ సమస్యలు మరియు గ్రామాలలో ఉన్న మౌలిక వసతుల సమస్యలపై జెసికి వినతులను అందజేశారు. అర్జీదారులకు వారు ఇచ్చేటువంటి అర్జీలకు నెంబర్లను కేటాయించి రసీదులను సైతం ఇచ్చి ఏ శాఖకు సంబంధించిన అర్జీలను వారికి చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా దోర్నాలలో ఏర్పాటు కాబోయే నేషనల్ హైవే రోడ్డులో భూములు కోల్పోవు రైతులు తమ యొక్క సమస్యను పరిష్కరించాలని జెసికి వినతి పత్రం అందజేశారు. భూమి విలువ ప్రస్తుతమున్న రేటు ఇవ్వాలని, కేజీ రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులు అర్జీలు అందజేశారు. మండల బీజేపీ ఆధ్వర్యంలో జెసికి మండలంలోని పలు గ్రామాలలో ఉన్నటువంటి వ్యవసాయ మంచినీటి సమస్యలు మరియు గిరిజన గూడాలలో ఉండేటువంటి గిరిజనుల సమస్యలు మొదమొదలైనవన్నీ వినతిపత్రం రూపంలో జేసీకి అందజేశారు. వీటిపై తక్షణమే స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయడం జరుగుతుందని ఆయన వారికి తెలిపారు. ఈ స్పందన కార్యక్రమము నందు మండల తహసీల్దార్ ఏ వేణుగోపాలరావు, మరియు ఎంపీడీవో నాసర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు వైద్యాధికారులు, డివిజన్ స్థాయిలో ఉన్న అందరూ అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు. అదేవిధంగా మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు అన్ని సచివాలయంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది అందరూ హాజరై ఎప్పటికప్పుడు జెసి సూచించే సూచనలను పాటిస్తూ అర్జీలను స్వీకరించడం జరిగింది.

2024లోను వైసీపీదే అధికారం

కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాబోవు 2024 లో కూడా వైయస్సార్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవుతారని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండలంలోని ఆర్ జి పురం పంచాయతీలో గడపగడప మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలందరికీ వివరిస్తూ ప్రజలతో మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారినా ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నని రాబోవు 2024లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కనిగిరిలో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నెంబర్ పెరుగు డాక్టర్ పెరుగుమురళీకృష్ణ, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవా సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, బీసీ సెల్ అధ్యక్షులు ఎలిక రమణయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 58 మెడల్స్

విశాలాంధ్ర-ఒంగోలు : డిసెంబర్ 9, 10 తేదీలలో తిరుపతిలో జరిగిన 42వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రకాశం జిల్లా నుంచి 25 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ కేటగిరీలలో కలిపి వీరు 58 మెడల్స్ సాధించారు. 30 ఏళ్లు పైబడిన ఎవరైనా ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులే. వచ్చే ఫిబ్రవరిలో పూణేలో జరిగే జాతీయస్థాయి పోటీలలో రాష్ట్రం నుంచి మొత్తం 380 మంది పాల్గొంటుండగా వీరిలో ప్రకాశం జిల్లా నుంచి 20 మంది ఉన్నట్లు ట్రైనర్స్ తెలిపారు. కాగా తిరుపతిలో జరిగిన పోటీలలో విజేతలైన వారిని జిల్లా కలెక్టర్ శ్రీ.ఏ.ఎస్. దినేష్ కుమార్ శుక్రవారం అభినందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరికట్ల సుమతి, ప్రకాశం జిల్లా సెక్రెటరీ పి.శివశంకర్, తదితరులు ఉన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

నివాళులు అర్పిస్తున్న యోగయ్య యాదవ్ తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆత్మ బలిదానం చేసిన రోజు ఈ సందర్భముగా సివిఎన్ రీడింగ్ రూమ్ దగ్గర వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భము యోగయ్య యాదవ్ మాట్లడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం 50 సంవత్సరాలు నిరంతర ఉద్యమం చేసినా గానీ సాధ్యం కాకపోతే చివరకు పొట్టి శ్రీరాములు 56 రోజులు ఆమరణ నిరహార దీక్ష చేసి అమరుడై తెలుగు రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి పొట్టశ్రీరాములు అని అయన గొప్పగాంధీయవాది, జాతీయ భావాలు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమములో బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగెమ్ శ్రీనివాసరావు,3వ మండల అధ్యక్షులు గుర్రం శ్రీనివాసరావు,పెట్లూరి ప్రసాదరావు. అరవింద గుప్తా,సుభాని తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ రక్షణలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంట్ రక్షణలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమయ్యిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భారత పార్లమెంట్ పై జరిగిన దాడిని జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ భారతదేశ ప్రజలు ఏంతో ప్రతిష్టాత్మకంగా, పవిత్రంగా భావించే పార్లమెంట్ పై దాడి హేయమైన చర్య అని, ఇది దేశం మీద జరిగిన దాడిగా ప్రజలు భావిస్తున్నారని, ఆ ఆగంతుకులకు ప్రవేశం కల్పించిన బీజేపీ పార్టీ మైసూర్ ఎంపీని పార్లమెంట్ నుండి బహిష్కరించాలని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ప్రధాని, అమిత్ షా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. దీనిపై సభలో చర్చకు అడిగితే సభ్యులను సస్పెండ్ చేయడం, రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ఇది చాలా చిన్న విషయమని కొట్టి పారేయడం చూస్తుంటే దీని వెనుక బీజేపీ ప్రమేయం కనిపిస్తుందని, ప్రజలు ఆలోచించాలని కోరారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.ఈ దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు . పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, పీసీసీ సభ్యులు ఎస్‌కె రసూల్, కొప్పోలు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవిరెడ్డి ఆదినారాయణ, సుదర్శి రవి,మననం ప్రసన్న రాజు, తెలగలపూడి బుజ్జి,ఉంగరాల శ్రీను, సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్ళ మీద నిల్చోని న్యాయవాదుల నిరసన దీక్ష

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన భూహక్కు యాజమాన్య చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కనిగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పాశం పిచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కనిగిరి కోర్టు దగ్గర న్యాయవాదుల రిలే నిరసన దీక్ష నాలుగో రోజు చేరటంతో మోకాళ్ళ మీద నిల్చోని నీరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టంలో ప్రజల వ్యక్తిగత ఆస్తుల హక్కులను కాలరాసే విధంగా ఉందని న్యాయస్థానాల పరిధిని తొలగించి హక్కులను నిర్ధారించే అధికారం రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. ప్రజల వ్యక్తిగత ఆస్తి హక్కుల విషయంలో రాజకీయ జోక్యం అధికారుల అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయి ప్రజలకు తీవ్ర నష్టం జరగడమే కాక భూకబ్జాదారులు ఈ చట్టని వరంగా ప్రజల వ్యక్తిగత ఆస్తి హక్కుల విషయంలో రాజకీయ జోక్యం అధికారుల అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయి ప్రజలకు తీవ్ర నష్టం జరగడమే కాక భూకబ్జాదారులు ఈ చట్టాన్ని వరంగా ఉపయోగించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని ప్రజలకు అందుబాటులో న్యాయం జరిగేలాగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామ సుబ్బారెడ్డి, షేక్ రబ్బాని, హరిప్రసాద్, సయ్యద్ షాహిద్, మోహన్, అచ్యుత సుబ్బారావు, ఎన్ .నాగరాజు, రాష్ట్ర న్యాయవాదుల గుమస్తా సంఘం నాయకులు సయ్యద్ యాసీన్, కే కేశవరావు పాల్గొన్నారు.

పి.యం మాతృ వందన యోజన పథకం బలోపేతంపై పార్లమెంట్‌లో మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయుచున్న పి.యం. మాతృ వందన యోజన పథకం క్రింద ప్రయోజనం పొందిన లబ్దిదారులు, 2020-21 లో కేటాయించిన నిధులు మరియు పథక బలోపేతానికి తీసుకుంటున్న చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన దీనికి కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖామంత్రి స్మ్రితి జుబిన్ ఇరానీ సమాధానమిస్తూ 18 సంవత్సరాల 7 నెలల నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యస్.సి. లు, యస్.టి. లు, దివ్యాంగులు, బి.పి.యల్. రేషన్ కార్డు దారులు, జాతీయ ఉపాధి హామీ పథక కార్డు దారులు, అంగన్వాడి టీచర్లు - సహాయకులు, పి.యం.జన ఆరోగ్య యోజన & కిసాన్ సమ్మాన్ నిధి క్రింద లబ్దిదారులు, జాతీయ ఆహార భద్రత రేషన్ కార్డుదారులు ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన పథకం క్రింద అర్హులని తెలిపారు. ఈ పథకం క్రింద ప్రారంభం నుండి 02-12-2023 వరకు రూ. 14,428 కోట్లు (కేంద్ర రాష్ట్రాల వాటాలు) 3.21 కోట్ల మందికి ప్రసూతి ప్రయోజనం మంజూరు చేయబడిందని తెలిపారు. పథకం ప్రారంభం నుండి 2 డిశంబర్ 2023 ఆంధ్రప్రదేశ్ లో 17,40,553 మంది లబ్ది పొందగా, ప్రకాశం జిల్లాలో 83,777 లబ్ది పొందారని, 2021-22 లో రాష్ట్రంలో గర్భిణులు రూ. 17,70,67,000/- ప్రసూతి ప్రయోజనం పొందగా, జిల్లాలో రూ.84,65,000/- పొందారని తెలిపారు.

4వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-మార్కాపురం : పిల్లలు, గర్భిణి బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని, ఐసిడిఎస్‌కు కేటాయిస్తున్న నిధులు పెంచాలని అలాగే అపరిష్కృతంగా ఉన్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటియుసి, సిఐటియు) రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు స్థానిక అంగన్వాడి సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారానికి నాలుగవ రోజుకు చేరుకుంది. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. సమ్మెకు మద్దతుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ ఆధ్వర్యంలో అ పార్టీ ప్రతినిధి బృందం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును అందించడం జరిగింది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ ఒకవైపు చాలీ చాలని వేతనాలతో మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో కొనుగోలు చేయలేక అంగన్వాడి వర్కర్స్ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయ సమ్మతమైన మార్గంలో వేతనాలు పెంచాలని ఎన్నో సంవత్సరాల నుంచి శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమని విమర్శించారు. సుప్రీంకోర్టు ఉద్యోగులకు కనీస వేతనం రూ 26,000 లు ఉండా లని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఆదేశాలను పెడ చెవిన పెట్టిందని విమర్శించారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం, సిఐటియు పట్టణ కార్యదర్శి రుబెన్, జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు టి రేణుక దేవి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సిఐటియు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లలిత కుమారి, కె ప్రభావతి, ఎం రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదేకుల ఖాసీం వలి, కిసాన్ నాయకులు శీలం రామకృష్ణారెడ్డి, ఎస్ కె.ఇస్మాయిల్, ఎస్ కె మతిన్ భాష ,జక్కుల బొర్రయ్య, ఎస్ కె అబ్దుల్ల,బొగ్గు రామిరెడ్డి, రిజ్వాన్, దేవిడ్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు

మాజీ మంత్రి శిద్ధ రాఘవరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం చాలా ఉందని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకులు శిద్ధ రాఘవరావు అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అమరజీవి పొట్టి శ్రీరాములు బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆర్య వైశ్యులు ధైర్యవంతులని నిరూపించిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పులికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పులికొండ బ్రహ్మేశ్వరరావు, మునగా కాంతారావు, శిఖ కొల్లి సుబ్బారావు, వలేటి రమేష్, గునుపూడి సుబ్రహ్మణ్యం, కొలిశెట్టి ఏడుకొండలు, అమరా ప్రసాద్, మిత్తింటి పుల్లారావు, అచ్యుత ప్రకాష్, కోటా వెంకటేశ్వర్లు, కొల్ల భాస్కర్, బొగ్గరపు సుబ్బారావు, పానుగంటి మోహనరావు, గార్లపాటి వెంకట శ్రీనివాసరావు, గార్లపాటి కృష్ణ, గార్లపాటి సుబ్బారావు, గార్లపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కొప్పులు రాజును సన్మానించిన శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-ఒంగోలు : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సీడబ్ల్యూసీ సభ్యునిగా కొప్పుల రాజు ఎన్నికై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ నికి మొట్ట మొదటిసారిగా విచ్చేసిన కొప్పుల రాజు కి శాలువా కప్పి చిరు సన్మానం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ చేశారు. మాజీ ఐఏఎస్ అధికారిగా దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిజేటి రోశయ్య ప్రభుత్వంలో నిరుపేదలకు పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిన ప్రధాత కొప్పుల రాజు అని తెలియజేశారు.

గ్రాండ్ సెమీ క్రిస్మస్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ సోమవారం ప్రసాద్ ఆసుపత్రి పక్క మైదానంలో నిర్వహించనున్న గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుక వాల్ పోస్టర్లను ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. శుక్రవారం పెద్దదోర్నాల్లో జరిగిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వాల్ పోస్టర్లు గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు అంబటి వీరారెడ్డి, బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, జడి లక్ష్మయ్య, లింగాల అబ్రహం, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, తంగిరాల చెన్నా రెడ్డి, నాగేళ్ల సత్యనారాయణ, పటాన్ ల్యాబ్ ఖాన్, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, చంటి, షేక్‌వలి, పాస్టర్లు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో యువత కీలకపాత్ర

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఒంగోలు సమీపంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 'స్వీప్' అవగాహనా కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఈ కళాశాలలో ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించి సుమారు 2 వేల మందిని ఓటర్లుగా నమోదు చేశారన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరూ కచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా 18 ఏళ్లు పూర్తి కాబోతున్న వారు ప్రాస్పెక్టివ్గా ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిదని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఈ.వి. ఎం., వి.వి.ప్యాట్ల పై అవగాహన కల్పించారు. తొలుత స్వీప్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ.ఆర్.ఓ. నారదముని, కళాశాల డైరెక్టర్ ఏ.వి.భాస్కరరావు, టంగుటూరు తహశీల్దార్, పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తుకు సాధ్యమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని మారెళ్ళ గ్రామంలో బూత్ నెంబర్200, 201లలో బాబు షూరిటీ భవిష్య త్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వైకాపా పాలన అస్తవ్యస్తంగా ఉందని దౌర్జన్యాలు అరాచకాలు భూదందాలు భూ ఆక్రమణలు వంటి అన్యాయా లతో సామాన్య ప్రజలు నరకయాతన పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరం కష్టపడి మరల తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ములకా నాగేశ్వరరావు ప్రముఖ వ్యాపారవేత్త కడప ఓబుల్ రెడ్డి మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగంటి నాగేంద్రబాబు ఒంగోలు పార్లమెంటు బీసీసెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య యూనిటీ ఇన్చార్జి పరిమిశర్మ పిసీపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మూలె వెంకటేశ్వర రెడ్డి నలబోలు మహేందర్ రెడ్డి తెలుగు యువత నాయకులు వీరపనేని నానిబాబు మోతుకూరి నరసింహం కుంకు బ్రహ్మయ్య బందారు సత్యం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ధనుర్మాస వ్రత మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరగనున్న ధనుర్మాస వేడుకల పోస్టర్‌ను మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఒంగోలులోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మాజీమంత్రి శ్రీ శిద్దా రాఘవరావు దంపతులు, టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు మరియు శిద్దా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ధనుర్మాస వేడుకలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తునట్లు తెలిపారు. డిసెంబర్ 16.12.23న రాత్రి12.34 ని.కు ధనుస్సు సంక్రమణంలో ధనుర్మాస వేడుకలు శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభం అవుతాయని, జనవరి 14వ తేదీ శ్రీ గోదాదేవి సహిత శ్రీ రంగనాథ స్వామి తిరు క్షల్యాణం, జనవరి 29 వ తేదీ 16 రోజుల పండుగతో ధనుర్మాస వేడుకలు ముగిస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. స్వామి వారికి ప్రతి నిత్యం తిరుప్పావై, ఆరాధన, అభిషేకాలు, అలంకరణ, తులసీ దళాల అర్చన, సామూహిక విష్ణు సహస్రనామ పారా యణం, ప్రవచనాలు వుంటాయని తెలిపారు. పదహారు రోజుల పండగ వేడుకలు ఉభయ దాతల సహకారంతో అత్యంత వైభవంగా జరుగునని అర్చకులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు శ్రీమతి శిద్దా వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు,వాహన సౌకర్యం మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

మైలచర్లలో పాఠశాల ఏర్పాటుకు కృషి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : అటవీ ప్రాంతమైన మైలిచర్ల గ్రామంలో పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ తెలిపారు. శుక్రవారం మైలచర్ల గ్రామాన్ని ఆయన సందర్శించారు. గతంలో ఈ గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రం కూడా అందజేశామని తెలిపారు. పాఠశాల ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించామని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ల నున్నట్లు ఆయన తెలిపారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

మన్నం రమణయ్య

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తుకు సాధ్యమవుతుందని మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో బూత్ నెంబర్ 288, 289లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై కరపత్రం పంపిణీ చేశారు. బూతు ఇంచార్జి మల్లెల శ్రీనివాసులు, కొమ్మలపాటి మధు పాల్గొన్నారు.